దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
గురువారం , 22 - 1 -2026

# తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ జెండా ఎగరాలి

**ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ బిఆర్ఎస్ లో చేరిక.నగరం లో భారీ ర్యాలీ కదం తొక్కిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు**

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

తొలి సమయం తొర్రూరు జనవరి 22





తొర్రూరు మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో 16 వార్డులను గెలుచుకునే విధంగా పావులను కలుపుతోంది. తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ను బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించి మున్సిపల్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తల తోపాటు పార్టీ కోసం శ్రమించి పార్టీ కౌన్సిలర్ను మున్సిపల్ చైర్మన్గా ఎన్నుకునే విధంగా చూడాలని మచ్చ సురేష్ తో పాటు పార్టీ నాయకులను మాజీ మంత్రి దయాకర్ రావు కోరారు. వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన మచ్చ సురేష్ చేరిక కోసం పట్టణ కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున సభకు హాజ రయ్యారు. రెండో వార్డ్ నుండి ఎనగందుల. సంతోష్ పాటు వందమంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మచ్చ సురేష్ గతంలో రెండు పర్యాయాలు చాంబర్ ఆఫ్ అధ్యక్షునిగా వ్యాపార వర్గాల, పట్టణ ప్రజల అందరితో పరిచయం ఉన్న వ్యక్తిగా అతనికి కి ఉన్న మంచి వ్యక్తిత్వం వలన భారత రాష్ట్ర సమితికి కలిసొచ్చే విధంగా మున్సిపల్ ఎన్నికలలో ఎలాగైనా ఇదివరకు ఉన్న నాయకులతోపాటు కొత్తగా వచ్చిన నాయకులతో సముష్టిగా సమన్వయంతో పనిచేసి భారత రాష్ట్ర సమితిని మున్సిపల్ చైర్మన్గా కౌన్సిలర్లుగా ఎన్నుకోవాలని తద్వారా తొరూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకులను కార్యకర్తలను కోరినారు. ఈ చేరికలతో భారత రాష్ట్ర సమితికి కొత్త ఊపు వచ్చినట్లు అయింది. టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుండి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి. సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చాకిలీల మణిరాజ్, మండల పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు పాలకుర్తి నియోజకవర్గం లోని మండలాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గతంలో తొర్రూర్ మున్సిపల్ పరిధిలో టిఆర్ఎస్ జండా ఎలా ఎగిరిందో ఈసారి అలాగే ఎగరాలని అందరూ సమిష్టి కృషితో పనిచేసి భారత రాష్ట్ర సమితి 16 మంది కౌన్సిలర్ల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని దయాకర్ రావు కోరారు.

# జిల్లెల మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఫుట్ బాల్ టోర్నమెంటు విజయవంతం

తొలి సమయం, వనపర్తి జనవరి 21

గెలుపొందిన క్రీడాకారులకు అవార్డులు ప్రధానం చేసినడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.వనపర్తి జిల్లా కేంద్రం పాలిటెక్నిక్ కళాశాల మైదానం నందు ప్రజా డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి గారి స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్ ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిగారు నిర్వహించారు. టోర్నమెంట్ లో 12 జట్లు తడపడగా ఫైనల్ కు వనపర్తి వర్సెస్ ఏజీ హైదరాబాద్ జట్లు చేరాయి. హోరా హోరీగా జరిగిన ఫైనల్ పోరులో వనపర్తి జట్టుపై ఏజీ హైదరాబాద్ జట్టు 2-0 గోల్స్ తేడాతోవిజయం సాధించింది. గెలిచిన ఏజీ హైదరాబాద్ జట్టుకు 50,000/- రూపాయలు నగదు షీల్డ్ ను చిన్నారెడ్డి గారు, ఆదిత్య రెడ్డి గారు అందజేశారు. రన్నర్ గా నిలిచిన వనపర్తి జట్టుకు 30,000/- రూపాయలు నగదు షీల్డ్ ను చిన్నారెడ్డి గారు, ఆదిత్య రెడ్డి గారు అందజేశారు. మూడవ ప్రైజ్ గ్లోబ్ హైదరాబాద్ జట్టుకు 20,000-రూపాయలు నగదు షీల్డ్ ను చిన్నారెడ్డి గారు, ఆదిత్య రెడ్డి గారు అందజేశారు. నాలుగోవ ప్రైజ్ హుబ్లీ జట్టుకు 10,000/-రూపాయలు నగదు షీల్డ్ ను చిన్నారెడ్డి ఆదిత్య రెడ్డి అందజేశారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆసియా ప్రాంతంలో క్రికెట్ ఆటకు ఎక్కువ ఆదరణ ఉన్నది కానీ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉన్న ఫుట్ బాల్ ఆట ను వనపర్తి జిల్లా నుంచి ఇండియా టీంకు ఆడాలని ప్రయత్నం తో డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్ను నిర్వహించడం జరిగిందని అన్నారు . నా కొడుకులు ఆదిత్య రెడ్డి, అనురాగ్ రెడ్డి గారికి ఫుట్ బాల్ క్రీడా అంటే చాలా ఇష్టమని వారు టీవీలో ఎక్కువగా ఫుట్ బాల్ మ్యాచ్లను తిలకిస్తారని తెలిపారు. ఫుట్ బాల్ టోర్నమెంట్ ను విజయవంతం చేసిన క్రీడా జట్లకు శుభా కాంక్షలు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్ ను విజయవంతం చేశారని,టోర్నమెంట్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఆదిత్య రెడ్డి మాట్లాడుతూఆటలకు కులమత బేధాలు లేకుండా ఎవరైతే పట్టుదలతో సాధన చేస్తారో వారికి విజయం లభిస్తుంది అని అన్నారు. క్రీడా కారులు మైదానంలోకి దిగిన తర్వాత ప్రపంచాన్ని మరిచిపోయి ఆడుతే ప్రపంచమే క్రీడాకారుల వైపు చూస్తుందని క్రీడాకారులను ఆదిత్య రెడ్డి గారు ఉత్సాహపరిచారు. ఆటలో ఓటమి కూడా భాగమేనని ఓటమి నుంచి గుణపాటాలు నేర్చుకొని విజయం సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. మనకంటూ ఒక గుర్తింపు ఉండకపోవచ్చు కానీ మనం ఆడే ఆట ద్వారా చాలామందికి గుర్తుండిపోతాం అలాగే మన ప్రాంతానికి గుర్తింపు తెస్తాం కాబట్టి క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేయాలని క్రీడాకారులకు సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వనపర్తి పుంగనూరు గోవుకు సీమంతం








తొలి సమయం, వనపర్తి జనవరి 21

వనపర్తి జిల్లా కేంద్రంలోని యూకే శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పుంగనూరు గోవుకు నేడు సీమంతం చేశారు. ఈ సీమంత కార్యక్రమంలో ప్రత్యేకంగా గోపూజ నిర్వహించి సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కూడా వచ్చి కార్యక్రమం విజయవంతం కావాలని అందరూ కోరుకున్న కోరికలు గోమాత తీర్చాలని ఆకాంక్షించారు. వేద పండితులు గోపాల శర్మ గోపూజ మహిమ, సీమంత కార్యక్రమ విశిష్టతలను వివరించారు. జన్మనిచ్చిన తల్లి తర్వాత మళ్లీ తల్లిగా భావించే గోమాత సన్నిధి సకల రుగ్మతలకు దూరంగా మానవుని కాపాడుతుందన్నారు. పూర్వం ప్రతి ఇంట్లో గోవులు ఉండటంవల్ల అప్పుడు రోగాల బెడద చాలా తక్కువగా ఉండేది అన్నారు. సామాజిక కార్యకర్త పోచ రవీందర్ రెడ్డి, మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు గా పాల్గొన్నారు.మల్యాల బాలస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ హైందవ సాంప్రదాయంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. గోమాతలో సర్వ దేవతలు కొలువై ఉంటారు అన్న నమ్మకంతో అందరూ భక్తిశ్రద్ధలతో పూజించడం పరిపాటి అన్నారు. అంతేకాకుండా అల్లారు ముద్దుగా యూకే శ్రీనివాస్ దంపతులు పుంగనూరు ఆవును పెంచుకుంటుండగా అది గర్భం దాల్చడం వల్ల మన ఇంట్లో గర్భిణీలకు ఏ రకంగా సీమంతం కార్యక్రమం నిర్వహిస్తారు అదే మాదిరిగా తాము పెంచుకున్న గోమాతకు కూడా సీమంతం చేయడం ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నది అన్నారు.శ్రీమతి కళ్యాణి యూకే శ్రీనివాస్, శ్రీమతి జయశ్రీ, యూకే వెంకటరమణ, శ్రీమతి శృతి యూకే కృష్ణకుమార్ లు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరికీ భోజనం ఏర్పాట్లు చేశారు.